www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023
5
చిత్తూరు



సచివాలయాల్లో రోజూ స్పందన : జెడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా పరిషత్ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి గురువారం చిత్తూరు నగర కార్పొరేషన్ పరిధిలోని 27వ డివిజన్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ స్పందన కార్యక్రమం నిర్వహించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలన్నారు. తపోవనం పాఠశాల విద్యార్థుల అనిమియాపై దృష్టి పెట్టాలన్నారు. ఇండ్ల నిర్మాణాల ప్రగతి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. స్పందనలో వచ్చే సమస్యలను రిజిస్టర్ చేసుకొని పరిష్కరించాలని సూచించారు.



ముగిసిన నామినేషన్ల ఘట్టం

మార్చి 13న పోలింగ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తూర్పు రాయలసీమ నియోజకవర్గం చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాల నోటిఫికేషన్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరినారాయణన్ ఈనెల 16వ తేదీ నోటిఫికేషన్ విడుదల చేశారు. గురువారం అంటే 23వ తేదీకి నామినేషన్ల స్వీకరణ సాయంత్రం మూడు గంటలకు ముగిసింది. 24వ తేదీ శుక్రవారం నామినేషన్లను పరిశీలన, 27వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాతో పోలింగ్ స్లీప్ సిద్ధం కానుంది. క్రమ సంఖ్య అభ్యర్థుల ఫోటో పేర్లు మాత్రమే ఈ ఓటరు బ్యాలెట్ పత్రంలో ఉంటాయి. వరస క్రమంలో ఓటరు ఎంపిక చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యతా క్రమంలో అంకెల రూపంలో ఎన్నికల నోడల్ అధికారి ఇచ్చే పెన్‌తో మాత్రమే అంకెల రూపంలో మార్చి 13వ తేదీ నిర్వహించనున్న పోలింగ్‌లో ఓట్లు వేయాల్సి ఉంటుంది. బ్యాలెట్ పత్రాలను భద్రపరిచేందుకు పివికెఎన్ డిగ్రీ కళాశాల, ఎస్‌సిఐ గోడౌన్, సీతమ్ కళాశాలలను పరిశీలించిన అధికారులు పివికెయన్ డిగ్రీ కళాశాలను ఏంపిక చేశారు. మార్చి 16వ తేదీ గురువారం కౌటింగ్ నిర్వహించనున్నారు. కౌటింగ్ ప్రక్రియ మూడు రోజులు జరిగే అవకాశముందని ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల పరిశీలకులు శ్రీధర్ గురువారం జిల్లా సచివాలయాన్ని సందర్శంచారు. జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్‌తో ఎంఎల్‌సి ఎన్నికల నామినేషన్స్ ప్రక్రియ, పోలింగ్, కౌటింగ్ ఏర్పాట్లపై చర్చించారు.



నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు శ్రీధర్

బలప్రదర్శనలు

అధికార, ప్రధాన ప్రతిపక్షం పార్టీల నుంచి పోటీస్తున్న అభ్యర్థులు నామినేషన్ల సందర్భంగా కార్లు, ఓపెన్‌టాప్ ప్రచార రథాల్లో హంగామాతో బలప్రదర్శనలు నిర్వహంచారు. పీడీఎఫ్ ఎంఎల్‌సీలు ఉద్యోగ, ఉపాధ్యాయ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, ప్రజాసంఘాల మద్దతుతో చిత్తూరు నగరంలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలంటూ కాలినడకన కట్టమంచి చెరువుగట్ట నుండీ నాగయ్య కళాక్షేత్రం వరకు భారీ పాదయత్ర నిర్వహించి విద్యారంగ పరిరక్షణ కోసం చేపట్టాల్సిన చర్యలపై సదస్సు నిర్వహించి పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ఎవరి పక్షాన శాసన మండలిలో నిలబడతారో మరో మారు రుజువు చేశారు.

నామినేషన్లు ఇలా...

అధికార, ప్రతిపక్షం ప్రత్యక్షంగా రంగంలోకి దిగి అభ్యర్థులను నిలబెటిన ఎంఎల్‌సీ ఎన్నికల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాలకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ చివరి రోజైన గురువారం పట్టభద్రుల స్థానాలకు 28 నామినేషన్లు, ఉపాధ్యాయ స్థానానికి 8 నామినేషన్లు దాఖలయ్యాయి.



నోటిఫికేషన్ విడుదల చేస్తున్న జిల్లా రిటర్నింగ్ అధికారి

ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు ఉపాధ్యాయుల నియోజకవర్గం నామినేషన్ వివరాలు

16వ తేదీన చిత్తూరుకు చెందిన గుర్రం రామమూర్తి (66) నామినేషన్ దాఖలు చేశారు. 17, 20, 21 తేదీల్లో ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు. 22వ తేదీన ఇండిపెండెంట్ అభ్యర్థులు నెల్లూరు జిల్లాకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి పర్వత రెడ్డి (51), నెల్లూరు జిల్లాకు చెందిన ప్రవీణా పర్వత రెడ్డి (44), నెల్లూరు జిల్లా కావలికి చెందిన కుట్టుబోయిన బ్రహ్మానందం (54), నెల్లూరుకు చెందిన బాబురెడ్డి పొక్కిరెడ్డి (58), అన్నమయ్య జిల్లా కలికిరి మండలానికి చెందిన ధనుంజయ శివయోగి (43), నెల్లూరు జిల్లా వింజామురు మండలానికి చెందిన చిన్నరమణ రెడ్డి లక్కు (53) నామినేషన్ వేశారు. మొత్తం 20 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గం నామినేషన్ వివరాలు

16వ తేదీ తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు జిల్లాకు చెందిన కంచర్ల శ్రీకాంత్ చౌదరి (42) నామినేషన్ వేశారు. 17వ తేదీన నామినేషన్లు దాఖలు కాలేదు. 20వ తేదీన ఇండిపెండెంట్ అభ్యర్థి బాపట్ల జిల్లా కు చెందిన నీలం సామ్యూల్ మోసెస్ (66), 21వ తేదీన ప్రకాశం జిల్లాకు చెందిన కిరణ్ దాసరన్న మట్టె గుంట (ఇండిపెండెంట్) (41), ప్రకాశం జిల్లాకు చెందిన మాదసి జాలారావు (ఇండిపెండెంట్) (41), ప్రకాశం జిల్లాకు చెందిన భాస్కరరావు కమ్మిశెట్టి (ఇండిపెండెంట్) (36), తిరుపతి జిల్లా వాకాడు మండలం నకు చెందిన బొట్టి కాయల చంద్రశేఖర్ (40) భారతీయ జనతా పార్టీకి చెందిన తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన సన్నారెడ్డి దయాకర్ రెడ్డి (36) తరపున ఎస్.జగ దీశ్వరనాయుడు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే 22వ తేదీన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు తిరుపతి జిల్లా కోట మండలానికి చెందిన శ్యాం ప్రసాద్ రెడ్డి పెర్నటి (50), తిరుపతి జిల్లా కోట మండలానికి హేమ సుష్మిత పెర్నటి (42), తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన కంచర్ల శ్రీకాంత్ చౌదరి (42), నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన కంచర్ల సరిత (40) నామినేషన వేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒంగోలుకు చెందిన రాయపాటి జగదీశ్ (38), చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలానికి చెందిన పల్లిపట్టు అభినవ్ విష్ణు (31), బాపట్ల జిల్లా కారంచేడు మండలానికి చెందిన గిరి శ్రీనివాసరావు (40), ప్రకాశం జిల్లా కనిగిరి మండలానికి చెందిన మీగడ వెంకటేశ్వర రెడ్డి (65), ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలానికి చెందిన పతంగి పలంక రెడ్డి (37), ప్రకాశం జిల్లా మద్దిపాదుకు చెందిన గుళ్ళపల్లి వీరభద్రాచారి (55), తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట చెందిన దొడ్ల శ్రీహరి (33), చిత్తూరు జిల్లా గంగవరం మండలానికి చెందిన పూసల రావి (53), నెల్లూరు జిల్లా టంగుటూరుకు చెందిన అంకయ్య చౌదరి మక్కెన (51), ప్రకాశం మండలం పొన్నలూరు మండలానికి చెందిన శివ ప్రసాద్ రెడ్డి గుండాల (38), నెల్లూరు జిల్లా అల్లురు మండలానికి చెందిన నక్కా దినేష్ (36) నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 62 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

స్థానిక సంస్థల ఎంఎల్‌సి

16 నుంచి 22వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు కాలేదు. 23వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిరుపతి జిల్లా, రెడ్డిఅండ్‌రెడ్డి కాలనికి చెందిన సుబ్రమణ్యం సిపాయి (64), ఇండిపెండెంట్ అభ్యర్థి చిత్తూరు జిల్లా విజయపురం మండలానికి చెందిన చుక్కా ధనంజెయులు రెడ్డి (50) నామినేషన్లు దాఖలు చేశారు.

స్థానిక బరిలో ఇద్దరు

వైసిపి, స్వతంత్ర అభ్యర్థి

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చిత్తూరు స్థానిక సంస్థల నియోజకవర్గం ఎన్నికకు, వైఎస్సార్‌సీపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామేషన్లు దాఖలు చేశారు. గురువారం మధ్యాహ్నం యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) అభ్యర్థిగా సిపాయి సుబ్రహ్మణ్యం (64), ఇండిపేండిట్ అభ్యర్థిగా సి.ధనంజేయులు (50) నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు అందజేశారు.

ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల పర్వం

తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయులు చిత్తూరు అథారిటీస్ నియోజకవర్గం ఎంఎల్‌సి స్థానాలకు గురువారంతో నామినేషన్ల పర్వం ముగిసింది. స్థానిక సంస్థల ఎంఎల్‌సి (చిత్తూరు అథారిటీస్ నియోజవర్గం) స్థానానికి గురువారం వైసిపి నుండీ తిరుపతికి చెందిన డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, స్వతంత్ర అభ్యర్థిగా సి.ధనంజేయులు నామినేషన్లు దాఖలు చేశారు. గురువారానికి నామినేషన్ల స్వీకరణ ఘటం ముగిసింది. స్థానిక సంస్థల ఎంఎల్‌సి అభ్యర్థిని టిడిపి తమ పార్టీని నుండీ పోటీలో దింపలేకపోయింది. స్వతంత్ర అభ్యర్థి ధనుంజేయులు నామినేషన్ సందర్భంగా ఆ పార్టీ నేతలు మద్దతుగా నిలిచారు. 24వ తేదీ ఉదయం 11గంటల జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అభ్యర్థుల నామినేషన్ల పరిశీలిన, 27వ తేదీ నామినేషన్ల విత్‌డ్రా ఉదయం 11 గంటల నుండీ సాయంత్రం 3 గంటల వరకు జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించనున్నారు. స్వతంత్రఅభ్యర్థి తన నామినేషన్‌ను ఉపసంహరించుకుంటే వైసిపి అభ్యర్థిని ఎంఎల్‌సిగా ప్రకటిస్తూ ఆదే రోజు డిక్లరేషన్ ప్రకటించే అవకాశముంది. స్వతంత్ర అభ్యర్థి ధనుంజేయులు పోటీలో ఉంటే మార్చి 13వ తేదీ ఉదయం 8 గంటల నుండీ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించి ఆదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఓటర్ల

శ్రీ కాళహస్తి డివిజన్ పోలింగ్ స్టేషన్ కేంద్రం పేరు - ఎస్‌కెఐటి ఇంజనీరింగ్ కాలేజి. మొత్తం ఓటర్లు- 155,

తిరుపతి డివిజన్ పోలింగ్ స్టేషన్ కేంద్రం పేరు మండల పరిషత్ కాన్ఫరెన్స్ హోల్ ఎంఆర్‌పల్లి, మొత్తం ఓటర్లు- 194

నగరి డివిజన్ పోలింగ్ స్టేషన్ కేంద్ర వెలుగు మీటింగ్ హోల్ దగ్గర మండల పరిషత్ కార్యాలయం, మొత్తం ఓటర్లు - 108

చిత్తూరు డివిజన్ పోలింగ్ స్టేషన్ కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హోల్, మొత్తం ఓటర్లు - 187

పలమనేరు డివిజన్ పోలింగ్ స్టేషన్ కేంద్రం పేరు జెడ్‌పి హైస్కూల్ (బాలికలు) నెంబర్-6, మొత్తం ఓటర్లు- 222

కుప్పం డివిజన్ పోలింగ్‌స్టేషన్ కేంద్రం పేరు జెడ్‌పి హైస్కూల్ (బాలురు) రూం నెంబర్ - 12, మొత్తం ఓటర్లు -99

మదనపల్లి డివిజన్ పోలింగ్‌స్టేషన్ కేంద్రం పేరు మండల పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హోల్, మొత్తం ఓటర్లు- 255

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం స్థానిక సంస్థల ఓటర్లు ఓటర్లు :1220 ఉన్నారు.

పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లు పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న, ఎంపిపి, తహాశీల్దార్

ప్రజాశక్తి-పెద్దపంజాణి: పట్టబద్రులు, టీచర్స్ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, తహసిల్దార్ హనుమంతు నాయక్ గురువారం పరిశీలించారు. మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఎన్నికలు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో జరగడానికి అన్నిచర్యలు తీసుకుంటున్నామని ఎంపిడిఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయి వసతులు ఏర్పాట్లు చేయడానికి తగినచర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా ర్యాంపులు, కరెంటు, తాగునీరు వసతులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అయితే పోలింగ్ కేంద్రాల దగ్గర నెంబర్లు లేవని గుర్తించి సత్వరచర్య తీసుకోమని పంచాయతీ, రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గ్రామ రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి

జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ

ప్రజాశక్తి- యాదమరి: రైతులు సాగుపద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి పొందవచ్చునని ఏడీఏ ఉమా సూచించారు. గురువారం మండల పరిధిలోని కాశిరాళ్ల, కోనాపల్లి, సచివాలయ పరిధిలో రబీ పంట నమోదును పరిశీలించారు. ప్రతి రైతు తాము పండించే పంటను ఈ క్రాఫ్ట్‌లో నమోదు చేయాలని ఆర్బికే సిబ్బందికి సూచించారు. కాశిరాళ్ల పరిధిలో రైతులు సాగుచేస్తున్న పంటను పరిశీలించారు. రైతులు పండించిన పంటలు ఈక్రాఫ్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతి రైతు భూసార పరీక్షల ద్వారా రైతులు వారి భూముల స్థితిగతులను తెలుసుకోవాలని అన్నారు. వాటికి కావలసిన పోషకాలు వ్యవసాయ అధికారుల, సూచనలు సలహాలతో అధిక దిగుబడిని పొందవచ్చునని తెలిపారు. ఆర్‌బికె సిబ్బంది రైతులు పండించే పంటలను క్షేత్రస్థాయిలో ఆర్‌బికే సిబ్బంది రైతుల పొలాల్లో పర్యటించి చీడపీడలపై, సలహాలు సూచనలు తెలియజేయాలని తెలిపారు. అనంతరం కాసిరాళ్ల ఆర్బికే కేంద్రంలో రికార్డును పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చరిత, అగ్రికల్చర్ అసిస్టెంట్స్ సాయిచరణ్ రెడ్డి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

విద్యారంగ రక్షణకు ప్రజాఉద్యమం

పిడిఎఫ్ అభ్యర్థులు బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ అభ్యర్థులు బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యారంగ రక్షణకు ప్రజలను కలుపుకొని ప్రజాపోరాటాని చేయనున్నట్లు పితడిఎఫ్ అభ్యర్థులు బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానానికి బాబురెడ్డి, పట్టభద్రుల స్థానానికి వెంకటేశ్వరరెడ్డి ఒక్కొసెట్ నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.హరినారాయణన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ యుటిఎఫ్, ఎస్‌టియు, డిటిఎఫ్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల మద్దతుతో పిడిఎఫ్ ఎంఎల్‌సీలుగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై శాసన మండలిలో తమ గళం వినిపించడంతో పాటు సిపిఎస్ రద్దు, పిఆర్‌సీ సాధన కోసం కృషి చేయడంతో పాటు ఏండ్ల తరబడీ పనిచేస్తున్నా కనీస వేతనాలకు నోచుకొని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, నూతన విద్యావిధానం పేరుతో వేలాది మంది ఉపాధ్యాయుల భవిష్యత్తు అంధకారం కాకుండా ప్రభుత్వంతో పోరాటం, డిఎస్‌సి ద్వారా ఖాళీగా ఉన్న టీచ్చర్ పోస్టుల భర్తీ వంటి సమస్యలపై శాసన మండలిలో పీడిఎఫ్ ఎంఎల్‌సీలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు గళం వినిపించనున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తోంది. ఏడు లక్షల మంది నిరుద్యోగులు ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డులు మంజురుచేసి సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయపార్టీల ప్రలోభాలకు లొంగకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ నిరుద్యోగుల పక్షాన నిలబడే పిడిఎఫ్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యాత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రన్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి. రమణలు, జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలు పాటించండి

జిల్లా అధికారి రామకృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఫ్యాక్టరీస్ అధికారి రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి- యాదమరి: యాదమరి ఇండియన్ ఆయిల్ చిత్తూరు టర్మినల్‌లో భద్రతా ప్రమాణాలు పాటించాలని చిత్తూరు జిల్లా డిప్యూటీచీఫ్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జిల్లా అధికారి రామకష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ టెర్మినల్‌లో ఏర్పాటుచేసిన ఎమర్జెన్సీ రెస్పాన్స్ డ్రిల్, బాంబు త్రెడ్ డ్రిల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా ఐఓసీఎల్‌లో 14 డీజిల్, పెట్రోల్ ట్యాంకులు, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను సేఫ్టీ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఐఓసీ టర్మినల్‌లో లారీ ఫీలింగ్ పాయింట్ పైప్లైన్లు, ట్యాంకులు, లీకేజీలు ఉన్న వాటిని గుర్తించి వెంటనే వాటికి భద్రతల ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకున్నారు. వేసవికాలం సందర్భంగా అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే ఇటీవల అమర్ రాజా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదాలు సంభవించడంతో ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా చర్యలు చేపడుతూ మాక్‌డ్రిల్ నిర్వహించారు. యాదమరి టెర్మిలల్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలతో సమావేశం నిర్వహించి వారికి అధికారుల అవగాహన కల్పించారు. ఆరు నెలలకు ఒకసారి జిల్లా అధికారులతో టెర్మినల్ భద్రత ప్రమాణాల దష్యా ప్రమాదాలు నివారించేందుకు వీలుగా ఎమర్జెన్సీ రిఫరెన్స్ డ్రిల్‌ను అధికారులు పర్యవేక్షించారు. ఏఆర్‌ఏ ఎస్‌పి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి పెద్దిరెడ్డి, ఏఆర్‌ఎస్‌ఐ సురేష్, కరుణాకర్ అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్, రెవెన్యూ డివిజనల్ అధికారి రేణుక, చీఫ్ టెర్మినల్ మేనేజర్ అమితాబ్ సర్దార్, ఐఓసిఎల్ అసిస్టెంట్ మేనేజర్ ఆంజనేయులు, టెర్మినల్ సేఫ్టీ మేనేజర్ అఖిలేష్, ఐఓసిఎల్ అధికారి రోహిత్, తహశీల్దార్ వై.చిట్టిబాబు, ఎంపీడీవో శివరాజ్, ఎస్సై సుమన్, వైద్యాధికారి సురేఖ, అధికారులు పాల్గొన్నారు.



టెర్మినల్‌లో భద్రత ప్రమాణాలు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది

నూతన టిఎంబి బ్యాంకు ప్రారంభం



సమావేశంలో ఏపిఎస్ ఆర్టీసీ వైఎస్‌చైర్మెన్ విజయానందరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని గాంధీరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన తమిళనాడ్ మార్కంటెల్ బ్యాంకును ఏపీఎస్‌ఆర్టీసీ వైస్‌చైర్మన్ విజయానందరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో 6 బ్రాంచ్లు కలవని, దేశవ్యాప్తంగా బ్రాంచీలున్న ఈ బ్యాంక్ చిత్తూరులో ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ బ్యాంకు సేవలను చిత్తూరు నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నగరపాలక డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పొదుపులతోపాటు వారి అవసరాలకు రుణసౌకర్యాన్ని కూడా పొందడానికి బ్యాంకులో ఎంతగానో సహకరిస్తాయని నూతన బ్యాంక్ సౌకర్యాలను పొంది అభివద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ రీజినల్ మేనేజర్ రాజప్పన్, మహేంద్రన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.
గమనిక: యాడ్‌వార్త ఫోటోతో సహా పెట్టగలరు.

26న ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పిఈఎస్ పబ్లిక్ పాఠశాలలో ఈనెల 26వ తేదీ ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పిఈఎస్ విద్యాసంస్థల కులపతి డాక్టర్ ఎంఆర్ దొరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఈఎస్ విద్యాసంస్థలు స్థాపించి 50 వసంతాలు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా పిఈఎస్ మల్టీ స్పెషాల్టి ఆసుపత్రి కుప్పం వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి విచ్చేయనున్నారని, ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య కారణాల వల్ల అనేక సమస్యలతో సతమతమవుతున్న నేటి సమాజం కోసం చేయూతనివ్వడమే ప్రథమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ వైద్య శిబిరంలో గుండెవైద్యం, నరాల శస్త్రచికిత్స, మూత్రకోశ వ్యాధుల చికిత్స, కిడ్నీ వ్యాధుల చికిత్స, మధుమేహ వ్యాధి, చిన్నపిల్లల వైద్యం, జనరల్ సర్జరీ శస్త్రచికిత్స, ఎముకలు, కీళ్ల వైద్యం, కంటివైద్యం, చెవి, ముక్కు, గొంతు వైద్యం, స్త్రీ గర్భకోశ వైద్యం, మానసిక వైద్యం, చర్మవ్యాధి వైద్యం, శ్వాసకోస వైద్యం, దంత వైద్యం మొదలగు సంబంధిత సమస్యలకు నిపుణులైన అనుభవం గల వైద్యుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించనున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఎస్వీబీసీ ఛానల్ పై ఈవో సమీక్ష

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: ఎస్వీబీసీ హిందీ ఛానల్ ద్వారా శ్రీవేంకటేశ్వర స్వామి వైభవాన్ని దేశమంతటా ప్రచారం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి గురువారం సమీక్షనిర్వహించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో గల కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో ఎస్వీబీసీ సిఈఓ షణ్ముఖ్‌కుమార్, జియో వైస్ ప్రెసిడెంట్(ముంబై), ఐటి జిఎం సందీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా తిరుమల, ఇతర అనుబంధ ఆలయాల్లో నిర్వహిస్తున్న వివిధ సేవలు, కైంకర్యాలు, పండుగలు, ధార్మిక కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి భక్తుని చెంతకు తీసుకెళ్లాలన్న ప్రధాన ఉద్దేశంతో శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రారంభమైందన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

ప్రజాశక్తి- గుడిపల్లి: స్థానిక పోలీసు స్టేషన్ ఎక్సేంజ్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ఆరు ద్విచక్రవాహనాలను శుక్రవారం మధ్యాహ్నం ఒంటి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు గుడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.5వేలు డిపాజిట్ రుసుము చెల్లించి, ఆధార్, పాన్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

వడదెబ్బ నివారణపై అవగాహన



ప్రజాశక్తి- యాదమరి: వేసవి కాలంలో ఉష్ణోగ్రతల తీవ్రత దృష్ట్యా ప్రజలు వడదెబ్బ భారినపడకుండా ఉండేలా వారు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్‌ఓ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమై వేడి పెరుగుతున్న దష్ట్యా ప్రజలు వడదెబ్బ భారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, కనుక వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించాలన్నారు. వ్యవసాయదారులు, కూలీలు, పశువుల కాపరులు ఉదయం 10గంటల పైబడి ఎండలో తిరగరాదని అలాగే సాయంత్రం నాలుగు గంటల తర్వాత వారి పనులకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే వారికి ఓఆర్ఎస్ ద్రావకం తాగేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నిర్మలమ్మ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన బియ్యం అందిస్తాం



ప్రజాశక్తి - పాలసముద్రం: ప్రజలకు నాణ్యమైన కర్నూలు సోనా మసూరి బియ్యం ప్రభుత్వం సింగిల్ విండో కార్యాలయంలో అందిస్తుందని సింగిల్ విండో అధ్యక్షురాలు గాలిజ్యోతి, జడ్పిటిసి సభ్యులు అనుబలగం తెలిపారు. గురువారం పాలసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయ ఆవరణలో జిల్లా ఫ్యాక్స్ డెవలప్మెంట్ మేనేజర్ పీడీసీ డీపీఎమ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోనా మసూరి బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గాలి జ్యోతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తక్కువ ధరకు సోనామసూరి కొత్త బియ్యం 25 కేజీ రూ.1100, పాత బియ్యం 25 కేజీ రూ.1300లు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. తరచూ సింగిల్ విండో కార్యాలయంలో బియ్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.
కార్యక్రమంలో జై చంద్ర, డైరెక్టర్లు లిల్లీ, సర్పంచ్ అయ్యప్ప, మహేష్ బాబు, రైతు భరోసా చైర్మన్ బాలయ్య, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకే నైపుణ్యాభివృద్ధి సంస్థ



ప్రజాశక్తి- సోమల: జిల్లాలోని మండలాల పరిధిలో నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఎంపీడీఓ నాగరాజు అన్నారు. డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో మండల వెలుగు సమాఖ్య సమావేశ మందిరంలో గురువారం నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివద్ధి సంస్థ వారిచే అవగాహన సదస్సును నిర్వహించారు. సంఘమిత్రలు నిరుద్యోగులను అవగాహన సదస్సుకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. దాదాపు 100 మంది నిరుద్యోగులు సదస్సులో పాల్గొనగా 35మంది శిక్షణకు ఎంపికైనట్లు ఏపిఎం శివ తెలిపారు.

నియోజకవర్గం ఐటీడీపీ కమిటీ

ప్రజాశక్తి- రొంపిచెర్ల : తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రఅధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశానుసారం పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా బాబురెడ్డి ఆధ్వర్యంలో గురువారం పుంగనూరు నియోజకవర్గం ఐటిడిపి కమిటీకి నియామకపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా చల్లా బాబురెడ్డి మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గ ఐటీడీపీ కమిటీ అధ్యక్షుడిగా గూడూరు హరిబాబు నియమించడం సంతోషకరమని అభినందనలు తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి త్యాగరాజు నాయుడును, ఉపాధ్యక్షుడుగా ఇలియజ్, ఉపాధ్యక్షుడుగా ప్రకాష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మనోహర్ నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శిగా వసీం, కార్యనిర్వాహక కార్యదర్శిగా మనోజ్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా కళ్యాణ్, కార్యదర్శులుగా గణేష్‌రెడ్డి, చంద్రశేఖర్, ఇమ్రాన్ బాషా, గిరి ప్రసాద్, వినోద్ నాయుడు, అన్సర్ బాషాలను నియమించారు. వారికి నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఐటీడీపి ప్రధానకార్యదర్శి బి.కుమార్ పాల్గొన్నారు.

పెట్రోల్ నాణ్యత పరిశీలించిన తహశీల్దార్

ప్రజాశక్తి- పెద్దపంజాణి : మండల పరిధిలో పెట్రోల్ పంపులు పెట్రోల్, డీజిల్ నాణ్యతను తహశీల్దార్ హనుమంత నాయక్ పరిశీలించారు. మండలంలో నాలుగు పెట్రోల్ బంకులు ఉన్నాయని అందులో నాణ్యత పరిమాణాలు పాటించాలని పెట్రోల్ బంక్ యజమానులకు తాసిల్దార్ హనుమంతు నాయక్ సూచించారు. పరిశీలించిన పెట్రోల్ బంకులు నాణ్యత ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయని సంతప్తి వ్యక్తం చేశారు. వాహనదారులకు సరైన పరిమాణంలో పెట్రోలు డీజిల్ పంపిణీ చేయాలని పంపిణీదారులకు సూచించారు. తనిఖీ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఫణికుమార్, గ్రామరెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- రామకుప్పం: రామకుప్పం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ అధ్యక్షుడు ఎస్.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మండల పరిషత్ సమావేశపు మందిరంలో నిర్వహిస్తున్నట్లు రామకుప్పం మండల పరిషత్ అభివద్ధి అధికారి రాధాకష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో పట్టభద్రుల, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా నిబంధనల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ సభ్యులు, మండల పరిషత్ సభ్యులు, సర్పంచ్లు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి



ప్రజాశక్తి- పాలసముద్రం: రోడ్డు ప్రమాదాలు ఆరికట్టేందుకు చిత్తూరు ఎస్పి రిసాంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ బి.సురేష్ చెప్పారు. గురువారం పాలసముద్రం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ద్విచక్ర వాహదారులకు హెల్మెంట్ ధరించటం వల్ల వచ్చే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించకుండా వాహనాల నడిపితే వాహనాన్ని చీజ్ చేసి జరిమానా వేస్తామని హెచ్చరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాల నడిపి చిన్న వయసులోనే మతి చెందుతున్నారని, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. ముఖ్యంగా మైనర్లు ద్విచక్రవాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చర్యలు తప్పని అన్నారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టాలంటే రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని సూచించారు.

వైభవంగా ఆలయ కుంభాభిషేకం





ప్రజాశక్తి-పుత్తూరుటౌన్
పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలోని విద్యానగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవాలయం మహా కుంభాభిషేక మహోత్సవం వేడుకల్లో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె రోజా పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. పురోహితులు వేదమంత్రాలతో మంత్రిని ఆశీర్వదించారు. అనంతరం మంత్రిని శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు జయప్రకాష్, శంకర్, కౌన్సిలర్ జాన్‌కెనడీ, నాయకులు గజేంద్రనాయుడు, తాతయ్య, ఆలయ బోర్డు చైర్మన్లు, మెంబర్లు పాల్గొన్నారు.

● విద్యానగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవంలో నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆయన్ను ఘనంగా సన్మానం చేశారు. నియోజకవర్గ ఎస్సీసెల్ ప్రెసిడెంట్ ఆనంద్, మహేష్, పురుషోత్తం, చందు, శ్రీహరి, అనిల్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కౌన్సిల్ అధ్యక్షుడిగా హరినాథ్



ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట మండల యూటీఎఫ్ కౌన్సిల్ అధ్యక్షుడిగా హరినాథ్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న ఎంపీపీ మెయిన్ స్కూల్‌లో సమావేశం నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యు.టి.ఎఫ్ బలోపేతానికి ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా కషి చేయాలని కోరారు. అనంతరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులుగా వెంకటస్వామి, అధ్యక్షులు హరినాథ్, సహాధ్యక్షులుగా బి.వి.రాయ్, ఉపాధ్యక్షురాలుగా మీనా, మండల ప్రధాన కార్యదర్శిగా కె.చంద్రశేఖర్, కోశాధికారిగా మురళీ, మండల కార్యదర్శులుగా పరంధామరెడ్డి, పుణ్య ప్రసాద్, నవీన్, అంజిబాబు, మహబూబ్ బాషా, పెంచలస్వామి, అమత ధనమ్మ, మహిళా కమిటీ కన్వీనర్- శశికళ, కో-కన్వీనర్ దీప, సి.పి.ఎస్ కన్వీనర్‌గా ఎస్.చాంద్‌బాషా, మహిళా కన్వీనర్ గా రోజా, ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్‌గా వరదారెడ్డి, మండల ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సి.వెంకటసుబ్బయ్య, కో- కన్వీనర్ కేతిరెడ్డి సత్యంలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దేవరాల నిర్మల, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి బండి మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి, రేణిగుంట మండల ఇన్‌ఛార్జి దండు రామచంద్రయ్య, విశిష్ట అతిథిగా తిరుపతి రూరల్ యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి కె. మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ సందానిని హత్య చేసింది మునిప్రకాష్

- గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి



ప్రజాశక్తి-వెంకటగిరి: ఈనెల 12న డక్కిలి మండలంలో జరిగిన ఆర్ఎంపీ డాక్టర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. గురువారం గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు సందానికి ఆర్ఎంపీ డాక్టర్‌గా మంచి గుర్తింపు ఉందని.. రోగులు అతని వద్దకే వెళు తున్నారని.. అతడిని చంపితే రోగులు తన వద్దకే వస్తారనే ఉద్దేశంతో పక్క గ్రామంలో ఆర్ఎంపీగా ప్రాక్టీసు పెట్టుకున్న బొలిగల మునిప్రకాష్ హత్యకు పథకం రచించాడన్నారు. రూ.2 లక్షలకు మాట్లాడుకొని మొదట రూ.15 వేలు ఇచ్చి పదిమందితో హత్య చేయించాడు. హత్యకు ప్రధాన కారకుడు లింగసముద్రం ఆర్ఎంపీ డాక్టర్ మునిప్రకాష్ కావడంతో అతడిని ఎ-1 ముద్దాయిగా గుర్తించామన్నారు. తిరుపతికి చెందిన పాత నేరస్థులు అనిల్, ప్రేమ్, పెట్లూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ సుబ్రమణ్యంలతోపాటు మిగిలిన ఏడుగురు కలిసి హత్యకు పాల్పడ్డారు. నెలరోజులుగా రెక్కీ నిర్వహించి హత్యకు ప్రణాళిక చేశారని.. నిందితులపై కేసు నమోదు చేసి వారిని రిమాండుకు పంపుతున్నట్లు వివరించారు.

ద్విచక్ర వాహనాల వేలం

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలో వివిధ అక్రమకేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎస్ఐ కష్ణయ్య తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు. ద్విచక్రవాహనాల వేలం పాట ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు విరాళం



ప్రజాశక్తి- సోమల: కామిరెడ్డివారిపల్లె పంచాయతీ ఇడదలవారిపల్లెలో నూతనంగా నిర్మించిన కోదండ రామస్వామి ఆలయానికి మాజీ ఎంపీటీసీ ఎల్కేటి రాజారెడ్డి, సర్పంచ్ శ్రీదేవి, వైసిపి నాయకులు నిరంజన్‌రెడ్డిలు రూ.50వేలు విరాళాన్ని అందజేశారు. ఈనెల 22, 23, 24వ తేదీలలో ఆలయ ప్రారంభోత్సవం, ఇతర కార్యక్రమాల నిర్వహణ కోసం విరాళాన్ని అందజేసినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ప్రజలు పాల్గొన్నారు.



అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి- గంగవరం
అనాథ శవానికి తన సొంత ఖర్చులతో అంత్యక్రియలు చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు గంగవరం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అశ్వత్ నారాయణ. తన విధులలో భాగంగా మండలంలోని ఉయ్యాలమిట్ట సమీపంలోని కౌండిన్యనదిలో గుర్తుతెలియని (55) వ్యక్తి శవం తేలినట్లు గ్రామస్తులు సమాచారం అందించారు. ఈమేరకు అక్కడికి చేరుకుని శవాన్ని వెలికి తీసి అందరికీ సమాచారం తెలిపినప్పటికీ ఎవరు ముందుకు రాకపోవడంతో ఏఎస్ఐ దగ్గరుండి కానిస్టేబుల్ సహాయంతో అతనికి అంత్యక్రియలు నిర్వహించారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలోని డిగ్రీ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం ఒకటో సెమిస్టర్, రెండో సంవత్సరం మూడో సెమిస్టర్ పరీక్షలను మార్చి 10వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని.. పరీక్షల నియంత్రణ అధికారి ఎం.దామ్లా నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను మార్చి 10వ తేదీ నుంచి 29వ తేదీ వరకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నిర్వహిస్తున్నామని వెల్లడించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్‌కి తావు లేకుండా కట్టుదిట్టంగా పరీక్షల ఏర్పాటుకు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిగ్రీ కళాశాల పరీక్షలకు సంబంధించిన తేదీలను ఆయా కళాశాలలకు పంపించామని హాల్ టిక్కెట్లు కళాశాల నుంచి విద్యార్థులు తీసుకొని సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరై ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి మురళీకష్ణ జన్మదిన వేడుకలు మున్సిపల్ కార్యాలయం, సచివాలయాల్లోనూ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పలమనేరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. భారీ కేక్ కటింగ్ చేసి పంచి పెట్టారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పవిత్ర మురళీకష్ణ దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ ఎస్కేఎస్ జాఫర్ ఏరియా, ఆసుపత్రి అభివద్ధి చైర్మన్ చెంగారెడ్డి, వైస్ ముజ్జు, కౌన్సిలర్‌లు షబ్బీర్, కోదండ రామయ్య, రమేష్ రెడ్డి, లక్ష్మీపతి యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి- పలమనేరు: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ పత్రిక సంపాదకులు పి.తులసినాధం నాయుడు ఒక ప్రకటనలో కోరారు. 1948 ఫిబ్రవరి నెల నుంచి 75సంవత్సరాల పాటు నిరంతరాయంగా వెలువడిన తెలుగు పత్రిక ఉపాధ్యాయ కావడం విశేషం అన్నారు. ఈనెల 26వ తేదీ ఆదివారం తిరుపతిలోని గంధమనేని శివయ్య భవనంలో రాష్ట్రస్థాయి ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనాడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అనేక సౌలభ్యాల సాధనకు విశేష కషి చేసిన ఉపాధ్యాయ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మార్కెట్ కమిటీ నిర్మాణ పనుల పరిశీలన



ప్రజాశక్తి -సోమల: మండలకేంద్ర సమీపంలో ఐదుకోట్ల 75 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న మార్కెట్ కమిటీ నిర్మాణ పనులను కడప మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. నిర్మాణ పనులు ఏడాది కాలంగా ఆగిపోవడంకు సంబంధించిన విషయాలను ఆయన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. నిధులు లేవని కాంట్రాక్టర్ పనులు ఆపి వేశారని నాగేశ్వరరావు ఆయనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సరళ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సేవాదల్ జిల్లా అధ్యక్షులుగా కిషోర్ కుమార్ రెడ్డి



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవాదల్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా కిషోర్ కుమార్‌రెడ్డి ఎంపిక చేసినట్టు రాష్ట్ర కమిటీ ప్రకటించినది పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషోర్ కుమార్‌రెడ్డి స్వస్థలం పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలంలోని తిమ్మోజిపల్లె అని, పంచాయతీ పార్టీ కోసం ప్రారంభ దశ నుంచి ఎనలేని సేవలు చేశారని అన్నారు. అంతేకాకుండా విద్యార్థి విభాగం సేవాదల్ నియోజకవర్గం అధ్యక్షులుగా, సోషియల్ మీడియా విభాగంలో గత 10 సంవత్సరాలుగా పార్టీలో కీలకంగా పనిచేసి పార్టీలో గుర్తింపు పొందారన్నారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఈపదవి రావడానికి సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు, జిల్లా అధ్యక్షులు భరత్‌కు మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ భాధ్యతని కట్టబెట్టినందుకు పార్టీకి రుణపడి ఉంటానని, పార్టీ బలోపేతం చేయడానికి కషి చేస్తానని తెలిపారు.

రెండు ఎకరాల చెరకుతోట దగ్ధం




ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని కొమరగుంట హరిజనవాడకు చెందిన రైతు జి కృష్ణయ్యకు చెందిన రెండు ఎకరాల చెరకు తోట ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. కొమరకుంట హరిజనవాడకు చెందిన కృష్ణయ్యకు రెండు ఎకరాల భూమిలో చెరకు తోటను సాగుచేస్తున్నాడు. దీనిపైనే కుటుంబం ఆధారపడి ఉంది. అయితే గురువారం ఉదయం ఉన్నట్టుండి చెరకు తోటకు నిప్పు అంటుకోవడంతో పంట పూర్తిగా దగ్ధమైంది. చేతికొచ్చిన పంట కాలిపోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలం వద్దకు చేరుకుని మంటలు ఆర్పారు. అనంతనం పోలీసులకు రైతు ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. పంట నష్టపోయిన రైతును జనసేన నియోజకవర్గ ఇంచార్జి యుగంధర్ పొన్న, నాయకులు చంద్రబాబు, రాజేంద్ర, కార్వేటినగరం మండల ఉపాధ్యక్షులు విజయ్ కలిసి పరామర్శించారు. అనంతరం చెరుకు తోటను పరిశీలించారు. ప్రభుత్వం తరపున నష్ట పరిహారం ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

రెండు ఇళ్లల్లో చోరీ

బంగారం, వెండి నగలు, నగదు అపహరణ

ప్రజాశక్తి- రొంపిచెర్ల: రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని రెండు ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు బీరువాలను పగలగొట్టి బంగారు, వెండి నగలు, నగదును చోరీ చేశారని బాధితులు రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక పాలెంవీధికి చెందిన అనసూయమ్మ ఐదు రోజుల క్రితం బెంగుళూరులో ఉన్న తన కుమారుడు శివ ఇంటికి వెళ్లారు. ఇదే అవకాశంగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలో బీరువా పగలగొట్టి అందులోని బంగారు తాళిబొట్టు,ఉంగరం, ఒక కిలో వెండి నగలు ఎత్తుకొని వెళ్లారని తెలిపారు. అదే వీధికి చెందిన రెడ్డప్ప వారం రోజుల క్రితం బెంగుళూరులో ఉన్న తన కుమారుడి దగ్గరికి వెళ్లారు. అతను లేని సమయం తెలుసుకొని గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలో బీరువా పగలగొట్టి అందులోని రూ.1.02 లక్షల నగదు, 800 గ్రాముల వెండి నగలు, జత బంగారు కమ్మలు చోరీ చేశారని తెలిపారు. బాధితులు రొంపిచెర్ల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకేరోజు రెండు ఇండ్లలో దొంగతనాలు జరగడంతో స్థానిక ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

రెండు దుకాణాల్లో చోరీలు



ప్రజాశక్తి- రామకుప్పం: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంకు వెళ్ళే రహదారిలో ఉన్న రెండు దుకాణాల్లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. గురువారం బాధితులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మేజర్ గ్రామపంచాయతీకి చెందిన షేక్ ఇసాక్‌కు చెందిన టీ దుకాణంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి రూ.2వేల నగదు, టీ తయారు చేసే సామాగ్రి దోచుకెళ్లారు. అలాగే రాజగోపాలచారికి చెందిన దుకాణంలో వెండి నగలు, 2వేల రూపాయలు నగదు చోరీకి గురైందన్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. చోరీ చేసిన వారిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

యువకుడిపై ఫోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి -సోమల: మండలంలోని తుడుంవారిపల్లి గ్రామానికి చెందిన ఓ బాలికను అదే గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు మాయమాటలు చెప్పి బాలికను లొంగదీసుకుని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కేసులో 22వ తేదీ బుధవారం రాత్రి బాలిక, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సోమల పోలీసులు తెలిపారు.

వేలం ద్వారా ఆదాయం

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో అక్రమ మద్యం కేసులో పట్టుబడిన 16 వాహనాలకు గురువారం వేలంపాట నిర్వహించారు. వీటి ద్వారా స్టేషన్‌కు రూ.5,50,000లు ఆదాయం వచ్చినట్టు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. వేలంపాట ఎక్సైజ్, పలమనేరు డిఎస్పి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.